# మందాట

చందు సోంబాబు
యం.సి.వి. శశిధర్

చార్మినార్ కట్టాక.

ఓరోజున:

రాత్రి పదిగంటలు దాటుతుండగా రాణాప్రతాప్ బార్‌లోంచి బయటకొచ్చారు నరసయ్య, సయ్యద్ మజీద్

ఇద్దరూ బాగా మందుకొట్టేశారు మందు తల కెక్కింది అయినా ఒకరి భుజంపైన ఒకరు చెయ్యివేసుకొని ఎంతో బుద్ధిగా నడుస్తున్నారు.

నరసయ్య, సయ్యద్‌మజీద్ చిన్నతనంనించీ ఎంతో మంచి స్నేహితులు వాళ్ళదొక టేమాట వాళ్ళుండేది చార్మినార్‌కి అవతలవైపు బస్సెక్కితే పదినిమిషాల్లో ఇల్లు చేరిపోతారు కాని నిషా వాళ్ళని ఖుషీ చేస్తోంటే నడవడంలో ఆనందంగా వుంది వాళ్ళకి

పైన చల్లని వెన్నెల... ఇద్దరు నడుస్తున్నారు. వాళ్ళలో వాళ్ళు మాట్లాడుకొంటున్నారు

"నువ్వు చాలా గొప్పవాడివి నరసయ్యా' అని మజీద్ అంటే

"లేదు భాయ్. నువ్వు దేవుడివి" అంటున్నాడు నరసయ్య.

మజీద్ ఆనందంగా నరసయ్యకేసి చూశాడు ఇద్దరూ మదీనా సెంటర్లో నిలబడిపోయి ఒకరి నొకరు ఆలింగనంచేసుకున్నారు తన్మయత్వంగా

"ఎదుటి వ్యక్తిలోని గొప్పతనాన్ని గుర్తించినవాడివి నిజంగా నువ్వే దేవుడివి భాయి" అన్నాడు సయ్యద్ మజీద్ నరసయ్యని.

వాళ్ళిద్దరూ నడుస్తున్నారు అడుగులు భారంగా తూలుతూ పడుతున్నాయి.

సయ్యద్ బీడీ వెలిగించాడు.

"నరసయ్య భాయ్"

"బోలో భాయ్"

"నిజంగా మన మైత్రిని శిలాశాసనంగా రాయచ్చు"

"అవును భాయ్ ఇప్పుడు కాకపోయినా మరో వందేళ్ళకైనా చరిత్రలో మన కథ వుంటుంది" అన్నాడు నరసయ్య

"నిజం భాయ్. నీలో వుంది రక్తం, నాలో వుంది రక్తం నువ్వు తింటావు. నేనూ తింటాను నేను తాగుతాను నువ్వు తాగుతావు పుట్టుక నువ్వూ నేనూ మనుషులం అంతే! ఈ మతాలు, భాషాభిమానం తెచ్చిపెట్టుకున్నవి గిల్లితే నీకూ నొప్పే. నాకూ నొప్పే అంచేత మనిషి మనిషిలానే బతకాలి. అంచేత నేనిప్పుడు చెప్పేదేవిటంటే మనం తాగిన మందు సాక్షిగా మనం ఎప్పుడూ అన్నదమ్ముల్లా వుండాలి" అన్నాడు సయ్యద్‌మజీద్

"అయితే మనిద్దరిలో 'అన్న' ఎవరో తేల్చేయ్" అన్నాడు నరసయ్య

"నా ఒళ్ళుచూసి పెద్దాడిననుకోకు: నువ్వు పొట్టిగా వున్నా నీ ఆలోచనలు దొడ్డగావుంటాయి అంచేత 'అన్న'వి నువ్వే నేను తమ్ముడ్ని" అన్నాడు సయ్యద్

వాళ్ళు చార్మినార్ ముందుకి వచ్చేశారు

నరసయ్య సయ్యద్ మజీద్‌ని ఆప్యాయంగా కౌగలించుకొన్నాడు.

"ఈ చార్మినార్ సాక్షిగా ఇక నువ్వు నా తమ్ముడివి" చెప్పాడు నరసయ్య.

ఇద్దరూ ఒక్కసారి చార్మినార్‌కేసి చూశారు వెన్నెల్లో మురిపెంగా కనబడింది చార్మినార్ ఇద్దరికీను

"సయ్యద్ భాయ్"

"బోలో భాయ్"

"మనం తాగుబోతులం. వేళకి ఇంటికి వెళ్ళం అవునా?"

"జీ భాయ్"

"మన పెళ్ళాంగార్లు మనమే వెధవపని చేసినా సహిస్తున్న రత్నాలు. అంచేత ఈ చార్మినార్‌ని తీసుకెళ్ళి వాళ్ళకి బహూకరిస్తే ఎంతో సంతోషిస్తారు"

నరసయ్య మాటలకి సయ్యద్ "సెభాష్" అన్నాడు

"అయితే కానీయ్" అన్నాడు నరసయ్య.

సయ్యద్, నరసయ్య చెరో స్తంభంవేపు కదిలారు. చార్మినార్‌ని వాళ్ళు తొయ్యడం మొదలు పెట్టారు. మందు తేలికగానే అనిపించింది వాళ్ళు ఒకరినొకరు చూసుకొన్నారు ఆప్యాయంగా కార్యదీక్షులై తిరిగి తోయడం మొదలు పెట్టారు పట్టుదలతో తోస్తున్నారు త్వరగా చార్మినార్‌ని తీసుకెళ్ళి వాళ్ళ భార్యలకి బహూకరించాలని ప్రయత్నిస్తున్నారు

వాళ్ళుచేస్తున్న పనిని చూసి దారినపోతున్న ఓ పోలీసు, కానిస్టేబుల్ అనంతరం సయ్యద్ నెత్తిన చేత్తో కొట్టి ముందుకు పోయాడు నవ్వుకుంటూ

సయ్యద్ పైకి చూశాడు నెత్తిని తడువుకొంటూ.

"నరసయ్యభాయ్ జాగ్రత్త పైనించి ఇటుకలు పడుతున్నాయి" అని స్నేహితుడ్ని హెచ్చరించాడు సయ్యద్ మజీదు

ఇద్దరూ అలిసిపోయారు చెమట్లు పడుతున్నాయి తూలుతున్నారు అయినా పట్టుదలతో తోస్తున్నారు చార్మినార్ని.

వంటిమీద చొక్కాలని తీసి పక్కనపెట్టారు చలిగాలి చమటవంటికి తగిలేసరికి వాళ్ళ ప్రాణంలేచి వచ్చినట్టయింది.

ఇద్దరూ చార్మినార్ని మళ్ళీ తోయడం మొదలు పెట్టారు

ఎలాగైనా సరే చార్మినార్‌ని తీసుకెళ్ళి భార్యలకి బహూకరించాలి!

ఒక్కసారి ఆగి వెనక్కి చూశారు. వాళ

నీలో వుంది రక్తం, నాలో వుంది రక్తం. నువ్వు తింటావు నేనూ తింటాను. నేను తాగుతాను. నువ్వు తాగుతావు. పుట్టుక నువ్వూ నేనూ మనుషులం. అంతే! ఈమతాలు, భాషాభిమానం తెచ్చిపెట్టుకున్నవి. గిల్లితే నీకూనొప్పే..



చొక్కాలు పెట్టిన చోట లేవు

"అరే మనం చాలా దూరం వచ్చేశాం తమ్ముడూ" అన్నాడు నరసయ్య.

"అవును" ఉత్సాహంగా అన్నాడు తమ్ముడైన సయ్యద్ మజీదు (ఆ చొక్కాలని ఎవడో ఎత్తుకుపోయాడని వేరే చెప్పనవసరం లేదు)

"అన్నా, ఓ సందేహం?" అన్నాడుసయ్యద్

"ఏమిటి?"

"కష్టపడి ఈ చార్మినార్‌ని తీసుకెళ్ళాక మనలో ఎవరి పెళ్ళాంగారికి దీన్ని బహూకరించాలి?" అడిగాడు సయ్యద్ మజీద్.

"అదేమిటి తమ్ముడూ ఇదో పెద్ద సమస్య అయిపోయినట్టుగా మాట్లాడతావు. నేను నీ అన్నని. నా పెళ్లాం నీకు వదినవుతుంది. వదినంటే తల్లితో సమానం మనం సంపాదించిన దాన్ని నీ తల్లికివ్వడం ధర్మం" అన్నాడు.

సయ్యద్ కోపంగా చూశాడు.

"నాకు తెలుసు భాయ్ నీది మోస నేను నీ తమ్ముణ్ణి. నా పెళ్ళాం నీకు మరదలు. నన్ను కొడుకులా చూసుకునే వదినా, నువ్వు మనస్ఫూర్తిగా దీన్ని నా పెళ్ళానికి బహూకరించడం న్యాయం"

"కాదు ఇది నా పెళ్ళానికే ఇవ్వాలి"

"లేదు నా పెళ్ళానికే ఇవ్వాలి"

"నా పెళ్ళానికే..."

"నా పెళ్ళాని..."

"నా పెళ్లా..."

# పుస్తక సమీక్ష

## తెలుగు తల్లి వెలుగు పందిరి

### కవితల సంపుటి

సంకలనకర్త : కర్నాటి లింగయ్య. ప్రచురణ : నందనవనం (సాహితీ సమితి) హైదరాబాదు. వెల : ఎనిమిది రూపాయలు. ప్రతులకు : 2-1-532, నల్లకుంట, హైదరాబాదు-500 044.

తెలుగు వెలుగును పులకింపజేసే పలువురి కవితలిందు పారాణి పూసుకొన్నయ్. సినారె 'పలు రుచులను మరిగిన మా తెలుగుజాతి కొసనాలుక పులకించాలంక తెలుగు పలుకే కలకండగా' అంటే, 'సాటి వాడనుఅంటే సత్యమే! మేటివాడను అంటే మిథ్యయే'-అని వివరిస్తే, నీలా జంగయ్య- 'స్వాంతమునన్ దగంత పరిసర్పిత పూతయశో విశాలవై సాగుమ ఆంధ్రప్రదేశమా' అంటారు. తెలుగుతల్లి వైభవాన్ని కొత్త పాతల గొంతుకలిందు కోటి శ్రుతులు మీటినయ్. తెలుగు వైభవం వెదజల్లిన వెలుగు, ప్రవహించిన ఉరవడి, శ్రుతి పెరిగిన అలజడి, రచనల్లో-రసంలో పాత వాసనే పహరా కాస్తున్నా, పుస్తకం రేటు గెటప్‌కు తగినట్లుంది.

## శ్రీమత్ప్రతాపగిరి ఖండము

రచన : కపిల కాయిలింగమూర్తి ప్రతులకు;- కె. కిశోరుబాబు, 15-34 వాణీసదనం, విద్యానగర్ కాలని నాగర్‌కర్నూలు. మహబూబ్‌నగర్ జిల్లా. వెల: పద్దెనిమిది రూపాయిలు

గేయ కవిత మీసం మెలేస్తూ. వచన కవిత ఢంకా మ్రోగించే నేడు. ప్రాచీన కవితకింకా భరతవాక్యం పాటుబడలేదనటానికి నిదర్శనంగా వెలసిందీ రచన-స్థల చారిత్రక కథా వస్తువును కావ్యస్థం చేసి. పూర్వ రీతిలో పద్యాన్ని భావబంధురంగా-మనోజ్ఞమహదానందంగా వెలయించిన ఈ కలం బలం కలది. అశ్వధాటి కాలకాలంగా. ప్రౌఢకార్య రచనా వైశేషకంగా వెలవడిన ఈ రచనలో బంధకవిత్వ ప్రాభవం కూడా చూపబడింది. కాకత్యాన్వయుపీ ధరారమణు కొకాలాన మాసీమ రక్షా కార్యంబు వహించి రందరో మహాసామంత విభాజితుల్ శ్రీకంఠార్చితు లర్థిసంఘములకున్ చింతామణుల్ వారి సేవా కైంకర్యము విప్పుడున్ నిలిచి విభ్రాజిన్ మదిన్ గొల్పెడిన్"-అన్న పద్యం కవి ప్రతిభకు మచ్చుతునక, మెచ్చింది కనుక

## భీమన్న సాహితీ షష్టిపూర్తి సంచిక

సంపాదకుడు : గనుమల జ్ఞానేశ్వర్, సాహితీ షష్టిపూర్తి ప్రచురణ వెల : ఇరవై అయిదు రూపాయలు. ప్రతులకు-ఆంధ్రసారస్వత పరిషత్తు తిలక్ రోడ్, హైదరాబాద్-500001

పద్య గద్య వచన కవితా రీతుల్లో త్రిగుణాత్మకసిద్ధి సాధించిన కవి కలానికిది సాహితీ షష్టిపూర్తి. లోగడ షష్టిపూర్తి జరగటం సాధారణ ప్రక్రియ. భీమన్న సాహితీ సేవలకిది రసమహోత్సవం. పదవులకు పెదవులను జారనీయని వ్యక్తిత్వంగల కవితాపాకం వీరి సొత్తు. రేపటి సుప్రభాతానికి దిగజారిన జీవితాలకు వెలుగు రావాలని కోరిన కలానికీ సంభావన గర్వకారణం. దివాకర్ల నుండి 'సినారె' దాకా, దాశరథి నుండి బాపురెడ్డి వరకు వీరి రచనా ప్రాభవాన్ని విశ్లేషించి గొడుగులు పట్టారు. గణాంకాకీ గణనకూ అంతరం అనంతం తెలుగునాట ప్రతికవికీ ఇలాంటి మహోత్సవాలు జరుగుతుంటే తిరిగి గాయలయుగం పారాణి పూసికొంటుంది. గద్య పద్య గేయాలకు వచనానికి పరిశుద్ధమైన ముద్రణ, సంచిక గెటప్ నీట్‌గా వున్నయ్.

—రంగకవి✻

---

"నా......"

"ఆపు..." అరిచాడు నరసయ్య.

"క్యాహై !"

"మనం దెబ్బలాడుకోవడం అనవసరం దీన్ని ఎక్కడ్నుంచి తేసుకొచ్చామో అక్కడే పెట్టేద్దాం" అన్నాడు నరసయ్య.

"అది నాకూ ఇష్టమే" అన్నాడు సయ్యద్ ముజీద్.

ఇద్దరూ చార్మినార్ వెనక పక్కకి వచ్చారు. స్తంభాలని పట్టుకుని వెనక్కి తోయడం మొదలెట్టారు. ఇద్దరికీ విసుగ్గా వుంది.

కోపంగా వుంది

కానీ చార్మినార్‌ని తోయడం ఆపలేదు మధ్య మధ్య ఒకర్నొకరు రుసరుసలాడుతూ చూసుకొంటున్నారు

"ఇంకా ఎంత దూరం తోయాలి?" విసుగ్గా అడిగాడు సయ్యద్.

"తీసుకొచ్చిన కాడికే"

"ఈలోగా అక్కడెవరన్నా గుడిసెలు వేస్తే" అనుమానంగా అడిగాడు సయ్యద్.

"పీకి పారేద్దాం"

సయ్యద్ చార్మినార్‌ని తోయడం ఆపేశాడు

"ఆగిపోయావే?" నరసయ్య అడిగాడు.

"ఇక నేను తోయను"

"ఎందుకు తోయవు?"

"నా ఇష్టం"

"ఇష్టం గిష్టం జాన్‌తానై, తోయి"

"తోయను"

"అదేం కుదరదు. ఇక్కడే దీన్ని వదిలేస్తే కూలీలతో తోయించుకుపోవాలని నీ ఉద్దేశ్యం. ముందుతోయ్"

"తోయను"

"తోస్తావా తోయవా?"

"తోయను"

"తోస్తావా తోయవా?"

"తోయను"

ఇద్దరు అరుచుకొంటున్నారు. క్రమంగా జనం పోగవుతున్నారు. ఏదో కలకలం...

"నీకే చెప్పేది"

"నాకేం చెప్పనవసరంలేదు"

"తొయ్"

"నయ్..."

* * *

● మర్నాడు పేపర్లో వార్త.

**చార్మినార్ దగ్గర ఉద్రిక్త పరిస్థితి**

పన్నెండుమందికి కత్తిపోట్లు. ముగ్గురి దుర్మరణం. చార్మినార్ తదితర ప్రాంతాల్లో నిరవధికంగా కర్ఫ్యూ విధిస్తూ పోలీస్ కమీషనర్ ఆదేశాలను జారీ చేశాడు. ✻